ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 21.05.2024 సమయం : 0705 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి, బీజేపీ సీనియర్ నాయకులు నరేంద్ర మోదీ ఈ రోజు వారణాసిలో 'మాతృశక్తి సమ్మేళనం' లో భాగంగా 25 వేల మందికి పైగా మహిళలతో ముచ్చటించనున్నారు.

2. లోక్ సభ ఎన్నికల ఐదో దశ పోలింగ్లో నిన్న దాదాపు 57.58 శాతం ఓటింగ్ నమోదైనట్లు ఎన్నికల సంఘం పేర్కొంది.

3.ఉత్తరాఖండ్ లోని ఛార్ ధామ్ యాత్రకు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొంటూ ఉండటంతో, ఆఫ్-లైన్ రిజిస్ట్రేషన్ ప్రక్రియను ఈ నెలాఖరు వరకు నిలిపివేశారు.

4.ఆంధ్రప్రదేశ్ లో పోలింగు అనంతర హింసపై ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) నిన్న తమ నివేదికను ఆ రాష్ట్ర పోలీస్ డైరెక్టర్ జనరల్ హరీష్ గుప్తాకు సమర్పించింది

PM VARANASI MATRI SHAKTI

-ప్రధానమంత్రి, బీజేపీ సీనియర్ నేత నరేంద్ర మోదీ ఈరోజు తన పార్లమెంటరీ నియోజకవర్గం వారణాసిలో 25 వేల మందికి పైగా మహిళలతో ముచ్చటించనున్నారు. సంపూర్ణానంద సంస్కృత విశ్వవిద్యాలయంలో 'మాతృ శక్తి

సమ్మేళనం' సందర్భంగా గృహిణులు, వైద్యులు, ఉపాధ్యాయులు, వ్యాపార యజమానులు, న్యాయవాదులు క్రీడాకారులతో మోదీ సంభాషిస్తారు. ఒక గంట నిడివి గల ఈ సమ్మేళన్‌లో అన్ని అంశాలలోనూ మహిళలే ప్రముఖ భూమిక పోషించనున్నారు. ఇదిలా ఉండగా ప్రధానమంత్రి రాత్రికి వారణాసిలోనే బస చేసి రేపు ఉత్తరప్రదేశ్‌లో జరిగే మరో రెండు ర్యాలీల్లో ప్రసంగించనున్నారు. కాగా వారణాసి నుంచి మోదీ మూడోసారి పోటీ చేస్తున్నారు. కాంగ్రెస్ సమాజ్‌వాదీ పార్టీ కూటమి అభ్యర్థి అజయ్‌రాయ్ ఆయనకు ప్రత్యర్థిగా పోటీ చేస్తున్నారు. వారణాసిలో జూన్ 1వ తేదిన ఎన్నికలు జరగనున్నాయి.

ఎన్.ఎస్.డి

EC VOTER TURNOUT

-నిన్న ఉదయం 7 గంటలకు ప్రారంభమైన 2024 సార్వత్రిక ఎన్నికల ఐదవ దశ పోలింగ్లో నిన్న రాత్రి 8 గంటల నాటికి సుమారుగా 57.58 శాతం ఓటింగ్ నమోదైంది. ఈ పోలింగ్ 49 పార్లమెంటరీ నియోజకవర్గాల్లో జరుగగా, పోలింగ్ జరిగిన రాష్ట్రాల్లోని పలు ప్రాంతాల్లో ఎండ వేడిని తట్టుకుని ఓటర్లు పెద్ద ఎత్తున తరలివచ్చారని భారత ఎన్నికల సంఘం తెలిపింది. నిన్న సాయంత్రం 6 గంటలకు పోలింగ్ ముగిసింది, అయినప్పటికీ పెద్ద సంఖ్యలో ఓటర్లు పోలింగ్ కేంద్రాల వద్ద క్యూలో ఉన్నారని తెలిపింది. జమ్మూ కాశ్మీర్‌లోని బారాముల్లాలో రాత్రి 8 గంటల నాటికి 54.67 శాతం పోలింగ్‌తో పూర్తిగా ప్రశాంతంగా జరిగిందని ఇది గత 35 ఏళ్లలో అత్యధికంగా నమోదైందని పేర్కొంది. ఈ దశలో ఎన్నికలు జరిగిన రాష్ట్రాలు కేంద్ర పాలిత ప్రాంతాలలో బీహార్, జమ్మూ కాశ్మీర్, లడఖ్, జార్ఖండ్, మహారాష్ట్ర

ఒడిశా, ఉత్తరప్రదేశ్  పశ్చిమ బెంగాల్ వున్నాయి. మొత్తం 695 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో నిలిచారు. బీహార్‌లో 52.82 శాతం, జార్ఖండ్‌లో 63 శాతం, లడఖ్‌లో 67.15 శాతం, మహారాష్ట్రలో 49.15, ఒడిశాలో 60.87 శాతం, ఉత్తరప్రదేశ్‌లో 57.79 శాతం, పశ్చిమ బెంగాల్‌లో 73 శాతం శాతం పోలింగ్ నమోదైందని ఎన్నికల సంఘం తెలిపింది. ముంబై, థానే, నాసిక్, లక్నో వంటి వివిధ  నగరాల్లోని పార్లమెంటరీ నియోజకవర్గాలలో 2019లో జరిగిన గత సార్వత్రిక ఎన్నికల్లో మాదిరిగానే ఓటర్లు ఉదాసీనత ధోరణిని ప్రదర్శించారని ఎన్నికల సంఘం తెలిపింది.

--ఎస్.ఎస్.డి

ECI-BARAMULLA VOTING

-జమ్మూ కాశ్మీర్‌లోని బారాముల్లా పార్లమెంటరీ నియోజకవర్గం గత 8 లోక్‌సభ ఎన్నికల్లో కంటే అత్యధిక ఓటింగ్ దిశగా చేరుకుందని భారత ఎన్నికల సంఘం వెల్లడించింది. బారాముల్లా, కుప్వారా, బందిపోరా, బుద్గాం జిల్లాల్లో నిన్న సాయంత్రం 5 గంటల సమయానికి 54.21 శాతం ఓటింగ్ నమోదయిందని పేర్కొంది. బారాముల్లా పార్లమెంటరీ నియోజకవర్గంలోని 2 వేల 103 పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ కేంద్రాల వద్ద లైవ్ వెబ్‌కాస్టింగ్‌తో పోలింగ్ జరిగింది. ప్రస్తుతం జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల్లో బారాముల్లా పార్లమెంటరీ నియోజకవర్గంలో 22 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. ఓటింగ్ సజావుగా, శాంతియుతంగా జరిగేందుకు భద్రతా సిబ్బందితో సహా పోలింగ్ సిబ్బంది అవిశ్రాంతంగా పని చేశారని భారత ఎన్నికల సంఘం పేర్కొంది.

--ఎన్.ఎస్.డి

J&K-GOVERNOR

-జమ్ము కాశ్మీర్ లోని బారాముల్లా పార్లమెంటరీ నియోజక వర్గంలో అత్యధికంగా పోలింగ్ నమోదైనందుకు ఆ రాష్ట్ర లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా ప్రజలకు ఈ ప్రక్రియలో భాగస్వాములైన అందరికీ అభినందనలు తెలిపారు.నిన్న బారాముల్లా పార్లమెంటరీ నియోజకవర్గంలో 58 శాతానికి పైగా ఓటింగ్ నమోదవడం చాలా ప్రోత్సాహకరంగా ఉందని, ప్రజాస్వామ్యంపై ప్రజల దృఢనిశ్చయం, అచంచలమైన విశ్వాసాన్ని తెలియజేస్తోందని లెఫ్టినెంట్ గవర్నర్ సామాజిక మాధ్యమం వేదికగా చేసిన పోస్ట్ లో పేర్కొన్నారు. ఈ ప్రజాస్వామ్య క్రతువులో పెద్ద సంఖ్యలో పాల్గొన్నందుకు బారాముల్లా ప్రజలకు ఆయన అభినందనలు, ధన్యవాదాలు తెలిపారు. స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా, ఓటర్లకు అందుబాటులో ఉంటూ, సమ్మిళితంగా, శాంతియుతంగా ఓటింగ్ జరిగేలా కృషి చేసిన భాగస్వాములందరినీ మనోజ్ సిన్హా ప్రశంసించారు. యువ ఓటర్లు తమ ప్రజాస్వామ్య విలువలపై అచంచలమైన విశ్వాసాన్ని వ్యక్తం చేయడం, సంబరాలు చేసుకోవడం సంతోషంగా ఉందని, అదే విధంగా అనంత్‌నాగ్-రాజౌరీ పార్లమెంటరీ నియోజకవర్గానికి మే 25వ తేదీన జరగబోయే పోలింగ్లో ఇదే తరహా సానుకూల ధోరణి కొనసాగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

--ఎన్.ఎస్.డి

UTTARAKHAND-CHARDHAM YATRA

-ఉత్తరాఖండ్‌లోని చార్‌ధామ్ యాత్రలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొంటూ ఉండటంతో ఆఫ్‌లైన్ రిజిస్ట్రేషన్ ప్రక్రియను ఈ నెలాఖరు వరకు  నిలిపివేశారు. ఛార్‌ధామ్ యాత్రకు సంబంధించి నిన్న డెహ్రాడూన్‌లో జరిగిన సమావేశంలో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి ఈ ఆదేశాలు జారీ చేశారు, భక్తుల రద్దీని తట్టుకోవడానికి టూర్ ఆపరేటర్లకు మార్గదర్శకాలను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ఇదిలా ఉండగా, చార్‌ధామ్ యాత్ర రాష్ట్రంలోని నాలుగు పుణ్యక్షేత్రాలలో సజావుగా కొనసాగుతోంది. గత 10 రోజులలో సుమారు 7 లక్షల మంది భక్తులు కేదార్‌నాథ్, బద్రీనాథ్, గంగోత్రి  యమునోత్రి పుణ్యక్షేత్రాలను సందర్శించారు. నిన్న ఒక్కరోజే, సుమారు 20,000 మంది భక్తులు ఉత్తరకాశీలోని గంగోత్రి, యమునోత్రిలను సందర్శించారు.

--ఎన్.ఎస్.డి

AP-DGP

- ఆంధ్రప్రదేశ్ లో ఎన్నికల అనంతరం చెలరేగిన హింసపై దర్యాప్తు నిమిత్తం ఏర్పాటు అయిన పోలీస్ ఇన్స్పెక్టర్ జనరల్ వినీత్ బ్రిజ్ లాల్ నేతృత్వంలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీసు ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) నిన్న తమ నివేదికను ఆ రాష్ట్ర పోలీస్ డైరెక్టర్ జనరల్ హరీష్ గుప్తాకు సమర్పించింది. పల్నాడు, అనంతపురం, తిరుపతి జిల్లాల్లో పోలింగ్ రోజు జరిగిన హింసాత్మక ఘటనలకు సంబంధించి నమోదైన కేసుల్లో తలెత్తిన విధానపరమైన లోపాలను గుర్తించడానికి ప్రత్యేక దర్యాప్తు బృందం SIT ను ఏర్పాటు చేశారు. డిజిపి కార్యాలయం నుండి వెలువడిన  ప్రకటన ప్రకారం, కేసులను తిరిగి పరిశీలించడానికి ప్రత్యేక దర్యాప్త

సభ్యులను ఆ జిల్లాలకు పంపారు. పోలీసు అధికారులు సంబంధిత జిల్లాల్లో బస చేసి కేసులను ఆధారాలతో సహా సమీక్షించారు. జిల్లాల్లో మొత్తం 33 కేసులను గుర్తించామని, వీటిలో 1370 మంది నిందితులు ఎన్నికల అనంతర హింసతో సంబంధం కలిగి ఉన్నారని పోలీసులు తెలిపారు. వీరిలో 124 మందిని అరెస్టు చేయగా, మరో 94 మందికి సీఆర్‌పీసీ కింద నోటీసులు జారీ చేశారు. ఈ ఘటనలపై అధికార వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ, ప్రధాన ప్రతిపక్షం తెలుగుదేశం పార్టీ పరస్పరం ఆరోపణలు చేసుకున్నాయి. ఆంధ్రప్రదేశ్లో హింసాత్మక ఘటనలపై వార్తలు రావడంతో భారత ఎన్నికల సంఘం డీజీపీకి సమన్లు పంపిన విషయం తెలిసిందే.

--ఎన్.ఎస్.డి

STATE MOURNING

-హెలికాప్టర్ ప్రమాదంలో మరణించిన ఇరాన్ అధ్యక్షుడు డాక్టర్ సయ్యద్ ఇబ్రహీం రైసీ, విదేశాంగ మంత్రి హొస్సేన్ అమీర్-అబ్దొల్లాహియాన్ లకు నివాళులర్పిస్తూ మనదేశం ఈరోజు ఒక రోజు సంతాప దినంగా ప్రకటించింది. దేశవ్యాప్తంగా జాతీయ జెండాను క్రమం తప్పకుండా ఎగురవేసే అన్ని భవనాలపై నేడు జాతీయ జెండాను అవనతం చేస్తారు. ఈరోజు అధికారిక  వినోద కార్యక్రమాలు అన్నీ రద్దు చేస్తారు.  వారి ఇరువురి మృతి పట్ల ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ సంతాపం వ్యక్తం చేశారు.

--ఎన్.ఎస్.డి

KERALA-HAJ

-కేరళలో, ఈ సంవత్సరం ఆ రాష్ట్రం నుండి హజ్ యాత్రికుల మొదటి బృందం కాలికట్ అంతర్జాతీయ విమానాశ్రయం నుండి జెడ్డాకు నిన్న అర్ధరాత్రి బయలుదేరి వెళ్ళింది. 80 మంది మహిళలతో సహా 166 మంది యాత్రికులు కాలికట్ నుండి ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ ప్రారంభ విమానంలో ప్రయాణిస్తున్నారు. నిన్న మధ్యాహ్నం విమానాశ్రయంలో ప్రారంభమైన హజ్ క్యాంపు వచ్చే నెల 9 వరకు కొనసాగుతుంది. ఈ ఏడాది 17,883 మంది యాత్రికులు హజ్ యాత్ర చేయనున్నారు. ఇందుకోసం కేరళ హజ్ కమిటీ ఏర్పాట్లు చేసింది. రాష్ట్రంలోని హజ్ యాత్రికుల కోసం కోజికోడ్‌తో పాటు, మరో రెండు ఎంబార్కేషన్ పాయింట్‌లు కొచ్చి కన్నూర్ లలో ఏర్పాటు చేసింది.

--ఎన్.ఎస్.డి

ICC-ISRAEL

-అంతర్జాతీయ న్యాయస్థానం చీఫ్ ప్రాసిక్యూటర్, కరీం ఖాన్ ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు తో సహా మరో ముగ్గురు  హమాస్ అగ్రనేతలకు అరెస్ట్ వారెంట్ల కోసం దరఖాస్తు  చేశారు. ప్రసారమాధ్యమాల నివేదికల ప్రకారం, ఇజ్రాయెల్,  గాజాలో జరిగిన యుద్ధ నేరాలు  మానవత్వానికి వ్యతిరేకంగా చేసిన నేరాలపై అరెస్ట్ వారెంట్లు జారీ చేయాల్సిందిగా కోరారు. మరోవైపు, అంతర్జాతీయ నేరాల న్యాయస్థానం ప్రకటన నేపథ్యంలో ప్రత్యేక కమాండ్ సెంటర్‌ను ఏర్పాటు చేయనున్నట్లు ఇజ్రాయెల్ విదేశాంగ మంత్రి ఇజ్రాయెల్ కాట్జ్ ప్రకటించారు.

ఎన్.ఎస్.డి

HEZBOLLAH- ISRAELI AIR STRIKE

-దక్షిణ లెబనాన్‌లో, ఈ తెల్లవారుజామున అనేక గ్రామాలు, పట్టణాలపై ఇజ్రాయెల్ జరిపిన వైమానిక దాడుల్లో ఐదుగురు హిజ్బుల్లా సభ్యులు మరణించారు ఐదుగురు గాయపడ్డారు. లెబనీస్ సైనిక వర్గాల ప్రకారం, ఇజ్రాయెల్ యుద్ధ విమానాలు నైరుతి పట్టణం నఖౌరా, ఆగ్నేయ గ్రామమైన మేస్ అల్-జబల్ లెబనీస్-సిరియన్ సరిహద్దులోని అల్-ఖుసైర్ పట్టణంపై దాడులు నిర్వహించాయి. ఇదిలా ఉండగా, అనేక ఇజ్రాయెల్ ప్రాంతాలపై దాడి చేయడం ద్వారా తాము ప్రతి దాడులు జరిపామని హిజ్బుల్లా ప్రకటించింది. హిజ్బుల్లా ఇజ్రాయెల్ మధ్య జరిగిన ఘర్షణల్లో ఇంతవరకు లెబనీస్ వైపు 477 మంది మరణించగా, వీరిలో 301 హిజ్బుల్లా సభ్యులు, 89 మంది పౌరులు ఉన్నారు. ఇజ్రాయెల్ ప్రకటన ప్రకారం, సరిహద్దులో 14 మంది సైనికులు ,11 మంది పౌరులు మరణించారు.

ఎన్.ఎస్.డి

**PKM::LAXMI SSP-I**
**20.05.2024**

**PM VARANASI MATRI SHAKTI**

Prime Minister and Senior BJP leader Narendra Modi will interact with more than 25 thousand women tomorrow in his parliamentary constituency Varanasi.

Mr. Modi will interact with the women- homemakers, doctors, teachers, business owners, advocates, and athletes, during a 'Matri Shakti Sammlelan' at Sampurnanand Sanskrit University. Women will play every role in this one hour long Sammelan including comparing and other activities. Prime Minister will stay in Varanasi tomorrow night and on Wednesday he will address two more rallies in Uttar Pradesh.

Mr. Modi is contesting third time from Varanasi. Congress Samajwadi Party alliance candidate Ajay Rai is challenging him. Varanasi goes to the polls on June 1.

**<>SUSHIL CHANDRA TIWARI/LUCKNOW/MAIL/2026 hrs.**

**PKM SSP-I**

**20.05.2024**

**ECI-BARAMULLA VOTING**

Election Commission today said that Jammu and Kashmir's Baramulla parliamentary constituency is heading for the highest voter turnout in the last 8 Lok Sabha elections. Voter turnout of 54.21 per cent was recorded as of 5 PM in the districts of Baramulla, Kupwara, Bandipora and Budgam. Polling took place in 2 thousand 103 polling stations across the Baramulla Parliamentary constituency with live webcasting at the polling stations. There are 22 candidates in the fray in the Baramulla parliamentary constituency in the ongoing General Elections. The Commission said polling personnel including security personnel worked tirelessly to ensure smooth and peaceful voting.

**<><>PALLAVI/1955 HRS**

**PKM SSP I**
**20.5.24**

**EC VOTER TURNOUT**

Polling in the fifth phase of General Elections 2024 which commenced at 7 AM today. across 49 Parliamentary Constituencies recorded an approximate voter turnout of 57.58 percent as of 8 PM today. Election Commission said that voters came out in large numbers braving hot weather in many parts of the states that went for polls today. Polling was closed at 6 PM, but a

large number of voters were still in the queue at polling stations.

Polling in Baramulla in Jammu and Kashmir was completely peaceful with a turnout of 54.67 percent as on 8 PM, and was the highest recorded in 35 years. Bihar, Jammu and Kashmir, Ladakh, Jharkhand, Maharashtra, Odisha, Uttar Pradesh and West Bengal, are the States and UTs that went to polls in this phase. A total of 695 candidates were in the electoral fray.

Bihar saw a voter turnout of 52.82 percent, Jharkhand saw a poll percentage of 63 percent, Ladakh recorded 67.15 percent voter turn out, Maharashtra recorded 49.15, Odisha saw 60.87 per cent voter turnout, Uttar Pradesh recorded 57.79 percent and West Bengal saw a turnout of 73 percent.

Election Commission said that Parliamentary Constituencies in various urban cities like Mumbai, Thane, Nashik and Lucknow continued the trend of urban apathy as noticed in last general elections in 2019.

With the conclusion of this phase, polling for General Elections is now completed in 25 States and UTs and 428 Parliamentary Constituencies. Polling is also complete for State Legislative Assemblies of Arunachal Pradesh, Sikkim, Andhra Pradesh and 63 assembly seats of Odisha State Assembly.

**<><>Suparna/2043 hrs**

**VISHNU::SUSHMA** **TSP-I**

**20.05.2024**

**J&K-GOVERNOR**

Jammu and Kashmir Lieutenant Governor Manoj Sinha has congratulated the people and all the stakeholders on the high voter turnout in Baramulla Parliamentary Constituency.

In a social media post, the Lt Governor said that the high voter turnout over 58 percent in Baramulla Parliamentary Constituency today is very encouraging and shows the people's determination and unwavering faith in democracy. He congratulated and thanked the people of Baramulla for joining the Maha Kumbh of democracy in large numbers.

Mr. Sinha appreciated the hard work of all the stakeholders to ensure free, fair, accessible, inclusive and peaceful conduct of voting. He said that he was happy to see young voters expressing and celebrating their unshakable faith in democratic values and hoped that this positive trend

will continue in the next phase on 25th of May for Anantnag-Rajouri Parliamentary Constituency.

**SUNIL KOUL, SRINAGAR, MAIL, 2240 HRS**

<><>

India has announced one day's state mourning today as a mark of respect on the death of Iran's President Dr. Seyyed Ebrahim Raisi and Foreign Minister Hossein Amir-Abdollahian in a helicopter crash. The national flag will be flown at half mast throughout the country today on all buildings where the national flag is flown regularly. There will be no official entertainment on the day.

Prime Minister Narendra Modi and External Affairs Minister Dr. S. Jaishankar have expressed condolences at the demise of Dr. Seyyed Ebrahim Raisi, and Hossein Amir-Abdollahian.

<><><>

**VISHNU TSP-II**

**20.05.2024**

**HEZBOLLAH- ISRAELI AIR STRIKE**

In southern Lebanon, five Hezbollah members were killed and five others were injured in Israeli air strikes on several villages and towns today. According to the Lebanese military sources, Israeli warplanes carried out raids on the southwest town of Naqoura, the southeast village of Mays al-Jabal and the town of al-Qusayr on the Lebanese-Syrian border. The raids killed five Hezbollah members and injured five others. Meanwhile, Hezbollah said that its fighters responded by attacking several Israeli sites.

The confrontations between Hezbollah and Israel have killed 477 people on the Lebanese side, including 301 Hezbollah members and 89 civilians. While according to Israel, 14 soldiers and 11 civilians have been

killed on its side of the border.

**<><><> IANS/NET/0305 HRS**

**PKM SSP-II**
**20-05-2024**
**ICC-ISRAEL**

The International Criminal Court's chief prosecutor, Karim Khan has applied for arrest warrants for Israeli Prime Minister Benjamin Netanyahu and top three Hamas leaders.

According to media reports, the arrest warrants are sought over war crimes and crimes against humanity committed in Israel and Gaza.

On the other hand, Israel's foreign minister Israel Katz has announced that a special command centre will be established in the wake of the announcement from the International Criminal Court.

**<><><>GK/NET/2004 HRS**
**PKM::HC SSP-I**
**20.05.2024**
**KERALA-HAJ**

In Kerala, the first group of Haj pilgrims from the state this year will embark for Jeddah from the Calicut International Airport , five minutes past midnight tonight.

166 pilgrims including 80 women will board the Air India Express inaugural flight from Calicut. The Haj camp at the Airport, which began this afternoon will continue till the 9th of next month.

This year, 17,883 pilgrims will perform the Haj, for which arrangements have been made through the Kerala Haj Committee. Besides Kozhikode, Kochi and Kannur are the two other embarkation points for Haj pilgrims in the state. <><>

**Raj Mohan, Kochi, MAIL, 2003 HRS**
**PKM::LAXMI SSP-I**
**20.05.2024**
**AP-DGP**

The Special Investigation team (SIT) of the Andhra Pradesh state police headed by Inspector General Vineet Brij Lal submitted its report to

Director General of Police Harish Gupta today. The SIT was formed after procedural lapses were identified in cases registered with regard to the violence on polling day that was reported from Palnadu, Ananthapuramu and Tirupati districts.

According to a media release from DGP's office, the SIT members were sent to those districts to re-examine the cases. Police officials camped at the concerned districts and reviewed the cases along with evidence. A total of 33 cases have been identified in the districts which included 1370 accused persons associated with the post-poll violence, said the police. Of those, 124 have been arrested and another 94 people have been issued notices under the CrPC.

The ruling YSR Congress Party and the main opposition Telugu Desam Party blamed each other for the incidents. The ECI had summoned the DGP after news of the violence in Andhra broke out. The report by the Andhra Pradesh police will be forwarded to the Election Commission of India.

**<>Allu Murali/Vijayawada/MAIL/2038 hrs.**